ప్రజాశక్తి

బుధవారం 6 మార్చి 2024

7

అల్లూరి సీతారామరాజు




జాతరను జయప్రదం చేయండి

ప్రజాశక్తి -హుకుంపేట: మండలంలోని మఠం పంచాయతీ మత్స్యగుండం వద్ద ఈ నెల 7,8,9 తేదీల్లో మహా శివరాత్రి జాతరలో ప్రజలందరూ భాగస్వాములై జయప్రదం చేయాలని ఆ పంచాయతీ సర్పంచ్ శత్రుకుమారి కోరారు. మంగళవారం మత్స్యగుండం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జాతర వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ జాతరకు అల్లూరి ఏజెన్సీతోపాటు ఉత్తరాంధ్ర జిల్లాలు, ఒడిశా నుంచి అధికసంఖ్యలో భక్తులు ముడుపులు చెల్లించుకుని, మొక్కులు తీర్చుకునేందుకు రానున్న నేపథ్యంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఎం.గోపాలపాత్రుడు, వి.మత్స్య కొండబాబు, ఆలయ కమిటీ సభ్యులు టి.అప్పారావు, ఎం.సూర్యనారాయణ నాయుడు, ఎస్ సింహాచలం, ఎంఎంఎల్ పాత్రుడు, ఉత్సవ కమిటీ సభ్యులు టి.భీమాబాబు,వి.ఈశ్వరరావు, ఎం.రాంబాబు నాయుడు, ఎ.బాలయ్య, కె.కేశవరావు, ఎం.మోహన్ పాల్గొన్నారు.

20 రోజుల్లో రోడ్ల నిర్మాణాల పూర్తి

● సిపిఎం జెడ్‌పిటిసి ఫిర్యాదుపై అధికారుల స్పందన



అధ్వానరోడ్లను పరిశీలిస్తున్న సిపిఎం నేతలు, గిరిజన సంక్షేమ అధికారులు

ప్రజాశక్తి- అనంతగిరి : రోడ్డు నిర్మాణాల్లో అక్రమాలు, అవకతవకలపై అధికారులు స్పందించారు. మండలంలోని పలు గిరిజన గ్రామాల్లో మూడు రోజుల క్రితం పర్యటించిన జెడ్‌పిటిసి దీసరి గంగరాజు, ఆయా గ్రామాల్లో రోడ్ల నిర్మాణాల్లో అవకతవకలు, నిధుల దుర్వినియోగంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పత్రికల్లో వచ్చిన వార్తలకు స్పందించిన గిరిజన సంక్షేమ ఇఇ గణేష్, వర్కింగ్ ఇన్‌స్పెక్టర్ శివ, సంబంధిత కాంట్రాక్టర్లతోపాటు సిపిఎం నేతల బృందం మంగళవారం మారిగంపాలెం, పాతకోట, రేగం, నందిగుమ్మి, మద్దిగరువు, పివిటిజి గ్రామాలైన తేనెపుట్టు, తెలరపాలలో సందర్శించి పరిశీలించారు. రోడ్ల నిర్మాణాల్లో లోపాలను అంగీకరించిన సంబంధిత అధికారులు, 15 నుంచి 20రోజుల్లో వాటిని పూర్తి చేస్తామని హామీనిచ్చారు. పర్యటనలో అనంతగిరి సిపిఎం మండల కార్యదర్శి సోమెల నాగులు, స్థానిక వైస్‌సర్పంచ్ పాంగి అర్జున్, ఆదివాసీ గిరిజన సంఘం నాయకుడు నరాజీ సురేష్ బాబు, రేగం తేనెపుట్టు గ్రామస్తులు సోమేల ధర్మనాయుడు, సోమెల రాంబాబు, ధర్మ, రామమూర్తి, గురుమూర్తి, వాలంటీర్ ఎస్.ఆనంద్, సద్దు గెమ్మేల దాసు, గెమ్మేల.సోమన్న, బురిడీ రమేష్, అప్పారావు, దేముడు, పండన్న పాల్గొన్నారు

నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోండి

● మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన జెసి



అధికారులకు సూచనలు చేస్తున్న జెసి భావన వశిష్ట

ప్రజాశక్తి -పాడేరు : ప్రతి ఓటరూ నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జెసి భావన వశిష్ట పిలుపునిచ్చారు. మంగళవారం చింతపల్లి మండలంలోని 16 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలోప్రజలతో మాట్లాడారు. పోలింగ్ కేందాలలో ఎన్నికల నిబంధనల మేరకు కనీస సౌకర్యాలు ఉన్నదీ లేనిదీ పరిశీలించి తగు సూచనలు చేశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన బలపం, రాళ్ళగెడ్డ, అన్నవరం, తదితర ప్రాంతాలలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జెసి భావన మాట్లాడుతూ, ఓటు హక్కుపై ఓటర్లను చైతన్యపరచాలని, ప్రతి గ్రామంలో స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని, పోలింగ్ కేంద్రాలలో విద్యుత, తాగునీరు, వికలాంగులకు అనువుగా ర్యాంప్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో చింతపల్లి ఎన్నికల డిటి రాజ్‌కుమార్, సెక్టోరల్ అధికారులు, రూట్, జోనల్ అధికారులు, బిఎల్‌ఒలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న గిరిజనుల దీక్షలు

● మన్యం జిల్లా అదివాసీ జెఎసి కన్వీనర్ గిరిధర్ మద్దతు

ప్రజాశక్తి -హుకుంపేట: మండల కేంద్రంలో గిరిజనేతరురాలు బుడ్డిగా కొండమ్మ అక్రమంగా నిర్మిస్తున్న దుకాణం, ఇళ్లు కూల్చేయాలని డిమాండ్‌చేస్తూ స్థానిక ఆదివాసీ గిరిజనుల చేస్తున్న రిలేదీక్షలు మంగళవారం ఎనిమిదోరోజుకు చేరుకున్నాయి. దీక్షలకు మన్యం జిల్లా ఆదివాసీ జెఎసి రాష్ట్ర కన్వీనర్ మదేలా గిరిధర్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఏజెన్సీలో 1/70 ఇతర చట్టాలకు తూట్లు పొడుస్తూ గిరిజనేతరులు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు చోద్యం చూస్తుండడం దుర్మార్గమన్నారు. హుకుంపేటలో గిరిజనేతరుల అక్రమ నిర్మాణాలను ప్రోత్సాహిస్తున్న స్థానిక సర్పంచ్ సమిడా పూర్ణిమ, ఎంఆర్ఐ సీతమ్మ, విఆర్ఒ దనసాని కొండబాబుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమ నిర్మాణదారులపై ఎల్‌టిఆర్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. మన్యం జిల్లా ఆదివాసీ జెఎసి నేతలు మువ్వల పుష్పరావు, తడిగిరి వైస్‌సర్పంచ్, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకులు కిల్లో రామారావు, ఆదివాసీ సేన రాష్ట్రఅధ్యక్షుడు సిహెచ్.రాజు, ఆదివాసీ గిరిజన నేత కొర్ర ఆనంద్, జన్ని దిల్సన్, బాలన్న పాల్గొన్నారు.

పాలకుల విధానాలతో గిరిజనానికి నష్టం

ప్రజాశక్తి -అరకులోయ రూరల్: మండలంలోని మాడగడలో ఎపి కాంగ్రెస్ ఆదివాసీ విభాగం రాష్ట్ర చైర్‌పర్సన్ పాచిపెంట శాంతకుమారి పర్యటించి, ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి గిరిజనులను తీవ్రంగా మోసం చేశాయన్నారు. బిజెపితో జత కట్టిన వైసిపి, టిడిపి, జనసేనలతో భవిష్యత్‌లో రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా గిరిజనులకు తీవ్రనష్టం పొంచి ఉందన్నారు. జిఒ 3రద్దుతో మన్యంలోని గిరిజనులకు శతశాతం ఉద్యోగావకాశాలను కోల్పోయారని, దీనిపై పాలక ప్రభుత్వాలు, గిరిజన ఎంపీ, ఎమ్మెల్యేలు స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. అరకు నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తాను పోటీచేస్తున్నానని, ఆదరించి, గెలిపించాలని అభ్యర్థించారు. గోడాగాడ్ వంతెన సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఆదివాసీ రాష్ట్ర కోఆర్డినేటర్ తెలగంజి సోమేశ్వరరావు, పిసిసి సభ్యుడు పాచిపెంట చిన్నస్వామి, అరకువేలీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొర్ర పోతురాజు, మండల అధ్యక్షుడు పాంగి గంగాధర్, మహిళా కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షురాలు గుంజిడి గేనమ్మ, సీనియర్ నాయకులు గుంజిడి సుబ్బారావు, కొర్ర రఘురాం, మహిళలు గ్రామస్తులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలపై విస్తృత ప్రచారం

ప్రజాశక్తి -హుకుంపేట :మండలంలోని సంతారి, రాప, మత్స్యపురం, బోడపుట్టు పంచాయతీల్లో బాబుష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా టిడిపి అరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి సివేరి దొన్నుదొర మంగళవారం విస్తృతంగా పర్యటించారు. టిడిపి ఇన్‌ఛార్జిగా నియమితులైన తర్వాత తొలిసారి మండలానికి వచ్చిన దొన్నుదొరకు స్థానిక టిడిపి శ్రేణులు ఘనస్వాగతం పలికారు. ముందుగా మండలకేంద్రంలోని మోదకొండమ్మను దర్శించుకున్నారు.అనంతరం సంతరి పంచాయతీ బిల్లాయిపుట్టు పర్యటించి, రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం, జనసేన ఉమ్మడి మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. . వచ్చే ఎన్నికల్లో టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని, టిడిపి, జనసేన అధికారంలోకి వస్తేనే గిరిజనులకు, అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు తులసిరావు, జనసేన మండల అధ్యక్షులు బల్జే కోటేశ్వరరావు పద్మాపురం ఎంపిటిసి కిల్లో సాయిరాం, అరకు అసెంబ్లీ ఎస్‌టి సెల్ అధికార ప్రతినిధి పట్టిపోయిన శంకరనాయుడు, నాయకులు అన్నపూర్ణమ్మ, సుమతి, లకే నాగేశ్వరరావు, మాలయ్య, సివేరి ఈశ్వరరావు, వెంకటరమణ, త్రినాథ్, వైస్-సర్పంచ్ దాసు పండన్న, అప్పలనాయుడు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

10న మన్యం బంద్‌ను జయప్రదం చేయండి

● ఆదివాసీ గిరిజన సంఘం పిలుపు



మాట్లాడుతున్న ఆదివాసీ గిరిజన సంఘం నేతలు ధర్మన్న పడాల్

ప్రజాశక్తి- పెదబయలు : మెగా డిఎస్‌సి, ఇతర ఉద్యోగాల భర్తీలో మన్యవాసులకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ ఈనెల 10న నిర్వహించే రాష్ట్రవ్యాప్త మన్యం బంద్‌ను జయప్రదం చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు సాగిన ధర్మన్న పడాల్, పూర్వ అధ్యక్షుడు బొండా సన్నిబాబు, జిల్లా కమిటీ సభ్యులు జె.సునీల్‌కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం పెదబయలులోని ఆదివాసీ గిరిజన సంఘం కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ, ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన మెగా డిఎస్‌సిలో ఆదివాసీ నిరుద్యోగ యువతకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. మొత్తం ఉపాధ్యాయ పోస్టుల్లో గిరిజన ప్రాంతంలో 1025 కేటాయిస్తే, వాటిల్లో కేవలం రెండు శాతమే ఉన్న గిరిజనేతరులకు 95శాతం పోస్టులు, 98శాతం ఉన్న గిరిజనులకు రెండు శాతం పోస్టులు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయడం దుర్మార్గమన్నారు. ల్లూరి జిల్లాలో 175 పోస్టుల్లో కేవలం 7పోస్టులు గిరిజనులకు కేటాయించగా, రంపచోడవరం చింతూరు ఏజెన్సీ ప్రాంతాల్లో 205 పోస్టులకు గాను 10, సీతంపేట ఏజెన్సీలో 35 పోస్టులకు ఆరు పోస్టులు. పార్వతీపురం ఐటిడిఎ పరిధిలో 70 పోస్టులకు గాను ఎనిమిది పోస్టులు, మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా 500 పోస్టులకు 38 పోస్టులు మాత్రమే ఎస్‌టిలకు కేటాయించారన్నారు. ఏజెన్సీవాసులకు శతశాతం ఉద్యోగవకాశాలను కల్పించే జిఒ3ను సుప్రీంకోర్టు రద్దు చేసిన తర్వాత, దీనిపై రివ్యూ పిటిషన్ కోర్టులో పెండింగ్‌లో ఉన్న పరిస్థితుల్లో మన్యవాసులకు నష్టం కలిగించేలా డిఎస్‌సి ఉద్యోగ నియామకాలు చేపట్టడం సరికాదన్నారు. ఇప్పటికే ఐసిడిఎస్, విద్యాశాఖ, ఏకలవ్య పాఠశాలలు, వైద్యఆరోగ్యశాఖల్లో చేపట్టిన నియామకాల్లో ఉద్యోగాలను దొడ్డిదారిన గిరిజనేతరులకు కట్టబెట్టిందన్నారు. ఇపుడు డిఎస్‌సి నియామకాల్లోనూ అన్యాయం చేస్తోందన్నారు. దీన్ని నిరసిస్తూ 10న చేపట్టే మన్యం బంద్‌లో ఉద్యోగులు, నిరుద్యోగులు, కార్మిక, కర్షకులు, విద్యార్థులు , మేధావులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

సీలేరు : ఏజెన్సీలో 100 శాతం ఉద్యోగాలు గిరిజనులతోనే భర్తీ చేయాలని, జిఒ3ని పునరుద్ధరించాలని, గిరిజన స్పెషల్ డిఎస్‌సి నిర్వహించాలని కోరుతూ ఈ నెల 10న జరుగు రాష్ట్ర వ్యాప్త మన్యం బంద్‌ను విజయవంతం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి జి.సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ బంద్‌లో ఎస్‌ఎఫ్‌ఐ, ఇతర ప్రజా సంఘాలు, ఆదివాసీ గిరిజన సంఘం ప్రత్యక్షంగా పాల్గొవాలని కోరారు.

మన్యం బంద్‌కు సిపిఎం మద్దతు

కూనవరం : గిరిజన సమస్యలు పరిష్కారం కోసం ఈనెల 10న జరిగే ఏజెన్సీ బంద్‌కు సీపీఎం సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఆ పార్టీ మండల కార్యదర్శి పాయం సీతారామయ్య అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పోలవరం ముంపు ప్రాంత ప్రజల సమస్యలు పరిష్కరించాలని, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు, సర్పంచ్ బి.వెంకమ్మ, రాముడు, పిచ్చయ్య, భద్రయ్య, ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.

ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోరా.?

● అధ్వానరోడ్డుతో నిత్యం అవస్థలు

● పట్టని నేతలు, అధికారులు

ప్రజాశక్తి -హుకుంపేట:అధ్వాన రహదారితో తరచూ ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదని సంపంగిపుట్టు గ్రామపెద్ద కేశవరావు, వైస్ ఎంపిపి సూడిపల్లి కొండలరావుతోపాటు గిరిజనులు ఆవేదన చెందుతున్నారు. సోమవారం రాత్రి మండలంలోని దుర్గం పంచాయితీ సంపంగిపుట్టు వెళ్తున్న టిప్పర్ లారీ బోల్తాపడిన నేపథ్యంలో వారంతా ఆందోళన వ్యక్తం చేశారు. కేశవరావు మాట్లాడుతూ సంపంగిపుట్టు, రణంకోట గ్రామాలకు సరైన రోడ్డు లేకే ప్రమాదం జరిగిందన్నారు. గతంలో వేసిన మట్టి రోడ్డు వర్షాలకు కొట్టుకుపోయి, రాళ్లు తేలిపోయి నడవడానికే ఇబ్బందులు పడుతున్నామన్నారు.

ఎన్నికల ముందు ఓట్ల కోసం హామీనిచ్చిన నేతలు తర్వాత మరిచిపోతున్నారని, ఇప్పటికైనా స్పందించాలని కోరారు. వైస్‌ఎంపిపి సూడిపల్లి కొండలరావు మాట్లాడుతూ, రణంకోట, సంపంగిపుట్టు గ్రామాల్లోని వారంతా ఆదివాసీ గిరిజనులే కావడంతో ప్రభుత్వం, నేతలు, అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారని ఆరోపించారు. పివిటిజి గ్రాంటుతోనైనా తారురోడ్డునిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు.

విద్యార్థిని మృతిపై ఎటిడబ్ల్యుఒ విచారణ

ప్రజాశక్తి -దుంబ్రిగుడ: మండలంలోని జంగుడ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థిని జన్ని మేరి మృతి ఘటనపై పాడేరు ఎటిడబ్ల్యుఒ రజిని విచారణ చేపట్టారు. పాడేరు ఐటిడిఎ పిఒ అభిషేక్ ఆదేశాల మేరకు మంగళవారం పాఠశాలను సందర్శించి హెచ్‌ఎంతోపాటు ఉపాధ్యాయులు, సిబ్బందిని ప్రశ్నించి, వారి వాంగ్మూలాన్ని తీసుకున్నారు. మృతి చెందిన విద్యార్థిని పాఠశాల నుంచి అనుమతి తీసుకుని స్వగ్రామానికి చేరుకున్న రోజుతోపాటు, పాఠశాలలో ఆమె వైద్యస్థితిపై ఆరా తీశారు విద్యార్థిని ఆరోగ్య వివరాలను రికార్డులను పరిశీలించారు. గత నెల 24న విద్యార్థినికి ఆరోగ్యం బాగులేదని తల్లిదండ్రులకు 'సమాచారం ఇచ్చిన విషయమై ఆరా తీశారు. ఈసందర్భంగా పాఠశాలలో ఉన్నప్పుడు మృతి చెందిన విద్యార్థిని ఆరోగ్యం నిలకడగా ఉందని, అనుమతితో ఇంటికి వెళ్లిన తర్వాత ఆర్యోగం క్షీణించిందని స్కూల్ యాజమాన్యం వివరించింది. అయితే తన బిడ్డ ఆరోగ్యం బాగోలేదని పాఠశాల నుంచి సమాచారం వచ్చిన తర్వాత వెళ్లి తీసుకొచ్చానని, ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం చేయించిన తర్వాతే ఇంటికి తీసుకెళ్లినట్లు పత్రికల్లో వచ్చిన వార్తలపై ఆరా తీశారు. విచారణ అనంతరం ఎటిడబ్ల్యుఒ రజని మాట్లాడుతూ ఐటిడిఎ పిఒ ఆదేశాలతో విద్యార్థిని మృతిపై సమగ్ర విచారణలో భాగంగా పాఠశాల యాజమాన్యం వాంగ్మూలాన్ని తీసుకున్నానన్నారు. మృతి చెందిన విద్యార్థిని స్వగ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని విచారించి, మొత్తం సమాచారాన్ని క్రోడీకరించి, పిఒను నివేదికను అందిస్తానని వెల్లడించారు. కాగా, గతనెల 24 నుంచి ఈనెల 3వరకు ఎనిమిది రోజుల వరకు విద్యార్థిని పాఠశాలకు రాకపోయినా, కారణమేంటనే విషయమై కనీసం స్పందించని పాఠశాల యంత్రాంగం తీరుపై విమర్శలు వస్తున్నాయి.

బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత

ఐటిడిఎ పిఒ సూరజ్ గనోరే



మాట్లాడుతున్న ఐటిడిఎ పిఒ సూరజ్ గనోరే

ప్రజాశక్తి-రంపచోడవరం

ఏజెన్సీలో బాల్య వివాహాలు నిర్మూలించే బాధ్యత అందరిపైనా ఉందని రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే పేర్కొన్నారు. స్థానిక ఐటిడిఏ సమావేశపు హాలులో సిడిపిఓలు బాల్య వివాహాలు నిర్మూలనపై మంగళవారం నిర్వహించిన సమావేశంలో పిఒ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. వివాహానికి అమ్మాయిలకు 18 ఏళ్లు, అబ్బాయిలకు అయితే 21 ఏళ్లు తప్పకుండా ఉండాలన్నారు. 18 ఏళ్లు నిండకుండా గర్భవతులైతే ఆరోగ్యానికి సంబంధించిన చాలా సమస్యలు వస్తాయని చెప్పారు. 18 సంవత్సరాల నిలకుండా ఎవరైనా పెళ్లిళ్లు చేసిన తల్లిదండ్రులకు, పెళ్లిలో పాల్గొన్న, దానికి సహకరించిన వారికి రెండు సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల వరకు జరిమానా విధిస్తారని తెలిపారు. అమ్మాయిలకు 18 ఏళ్లు నిండకుండా పెళ్లిళ్లు చేస్తే ఐసిడిఎస్, పోలీస్ శాఖల అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఏజెన్సీలోని బాలికలందరూ బడిబాట పడదాం బాల్య వివాహాలకు ముగింపు పలుకుదాం అనే నినాదంతో ముందుకు సాగాలనిన్నారు. ఈ సమావేశంలో జిల్లా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సూర్యలక్ష్మి, వెలుగు ఎపిడి ఎ.శ్రీనివాసరావు, డివిజనల్ డెవలప్మెంట్ అధికారి కె.కోటేశ్వరరావు, ఏడిఎంహెచ్‌ఓ జి.ప్రకాశం, సిడిపివోలు సంధ్యారాణి, ప్రసన్నలక్ష్మి, లక్ష్మీ, సుధా, దేవమణి, ఐసిడిఎస్ సూపరింటెండెంట్ రామచంద్రమూర్తి, వెలుగు డిపిఎం అపర్ణ, అంగన్వాడి సూపర్వైజర్లు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైసిపి నుండి సిపిఎం ప్రజా సంఘాల్లో చేరిక

ప్రజాశక్తి- చింతూరు

మండలంలోని పేగ పంచాయతీ పరిధిలో దెయ్యాలవాయి గ్రామంలోని వైసిపికి చెందిన 25 కుటుంబాలు మంగళవారం సిపిఎంలో చేరాయి. వారికి సిపిఎం మండల కార్యదర్శి సీసం సురేష్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వైసిపి ప్రభుత్వం, ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధిని తీవ్ర నిర్లక్ష్యం చేసిందని, నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే సిపిఎంతోనే సాధ్యమని భావించి ఆ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతం, ఆదివాసీ సమస్యల పరిష్కారానికి రానున్న ఎన్నికల్లో సిపిఎంని గెలిపించాలన్నారు. వార్డు మెంబర్ నుండి ముఖ్యమంత్రి వరకు అందరూ వైసిపి ప్రజా ప్రతినిధులే ఉండి ఏజెన్సీ ప్రాంతానికి ఏమి చేశారని ప్రశ్నించారు. కనీసం రోడ్లు, మంచినీరు, విద్యుత్ సౌకర్యం వంటి సౌకర్యాలు కల్పించలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల ఎంపీటీసీ వేక రాజ్‌కుమార్, సిపిఎం నాయకులు సుబ్బమ్మ, దేశయ్య, కన్నయ్య, గ్రామస్తులు పొడియం సన్నయ్య, వేక దేవయ్య, వేక కోశయ్య, పొడియం బాబురావు, మడకం అడమయ్య, మడక ముఖేష్, వేక ఐతమ్మ, పొడియం దేవమ్మ, ఉదయం దూలమ్మ, తదితరులు పాల్గొన్నారు.



పార్టీ కండువాలు వేస్తున్న సిపిఎం మండల కార్యదర్శి సురేష్

శివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి-రంపచోడవరం : ఈనెల 8న జరగబోయే శివరాత్రి ఉత్సవాలకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశపు హాల్లో వివిధ శాఖల అధికారులు, రంప శివాలయం కమిటీ సభ్యులతో శివరాత్రి ఉత్సవాలు ఏర్పాట్లపై సబ్ కలెక్టర్‌తో పాటు అడిషనల్ ఎస్పీ ఎ. జగదీష్ సమావేశం నిర్వహించారు. శివాలయాలలో ఏర్పాట్లు పక్కాగా ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏడిఎంహెచ్‌ఓ జి. ప్రకాశం, డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవన్, ఎంపీడీవో హరికృష్ణ, తాసిల్దార్లు సత్యనారాయణ, చలపతిరావు, సిఐ వి.వెంకటేశ్వరరావు, ఎస్ఐ మోహన్‌రావు, ఆర్టీసీ డిఎం రమణ, ఆర్ అండ్ బి డిఇ సతీష్, ఇపిడిసిఎల్ ఎఇ శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

పర్యవేక్షణ

రాజవొమ్మంగి : మండలంలోని జడ్డంగిలో మహాశివరాత్రి వేడుకల ఏర్పాట్లును రాజువొమ్మంగి సీఐ సన్యాసినాయుడు మంగళవారం పర్యవేక్షించారు. ఆలయ కమిటీ సభ్యులను ఆయన మాట్లాడి ఏర్పాట్లు గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, సింగిరెడ్డి రామకృష్ణ, గణజాల తాతారావు, గంగాధర్, రవి పాలొన్నారు.

ఆర్‌బికెల్లో ఈ-క్రాప్ ముసాయిదా జాబితా

ప్రజాశక్తి-కొయ్యూరు : మండలంలో 2023-24 రబీ సీజన్‌కు సంబంధించి ఈ-క్రాప్‌లో నమోదైన రైతుల వివరాలను, సామాజిక తనిఖీల్లో భాగంగా రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శించినట్లు మండల వ్యవసాయశాఖ అధికారి డి.ఉమాదేవి తెలిపారు. మండలంలోని మర్రివాడ, బూదరాళ్ల రైతు భరోసా కేంద్రాల్లో ఈ-క్రాప్ ముసాయిదా జాబితాను మంగళవారం ఆయన ప్రదర్శించారు. ముందుగా గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమాదేవి మాట్లాడుతూ రైతులు ముసాయిదా జాబితాను పరిశీలించి ఏవైనా సవరణలు ఉంటే వెంటనే గ్రామ వ్యవసాయ, ఉద్యానవన సహాయకులకు తెలపాలన్నారు.



పోలింగ్ కేంద్రంలో సౌకర్యాలు గురించి తెలుసుకుంటున్న కలెక్టర్ సునీత

చదువు పట్ల ఆసక్తి పెంచుకోవాలి

- జిల్లా కలెక్టర్ విజయ సునీత

ప్రజాశక్తి- చింతూరు : విద్యార్థులు చదువు పట్ల ఆసక్తి పెంచుకోవాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ విజయ సునీత సూచించారు. మండలంలోని తులసిపాక హెచ్ఎస్, చింతూరు జెడ్‌పి హైస్కూల్, చిడుమూరు ఎంపిపి పాఠశాల, చట్టి ఎంపియుపిఎస్ తదితర పాఠశాలలను మంగళవారం కలెక్టర్ సందర్శించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అక్కడ పోలింగ్ స్టేషన్లను, వసతులను పరిశీలించారు. అనంతరం హాస్టల్లో మధ్యాహ్న భోజనాన్ని, తరగతి గదులను సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చింతూరు ఐటిడిఎ పిఒ కావూరి చైతన్య, ఎంపిడిఓ రవిబాబు, ఎంఆర్ఓ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పోలింగ్, టెన్త్ పరీక్షా కేంద్రాల పరిశీలన

మారేడుమిల్లి : స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల ఆశ్రమ బాలుర జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ యం.విజయ సునీత మంగళవారం పరిశీలించారు. భద్రత చర్యలు, సౌకర్యాలు తనిఖీ చేశారు. అనంతరం సున్నంపాడు, మారేడుమిల్లిలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకట రమణ రావు తదితరులు పాల్గొన్నారు.

అవినీతిపై విచారణ చేపట్టాలని నిరాహార దీక్ష

ప్రజాశక్తి- చింతూరు : చింతూరు మండలం ఎర్రంపేటలోని అటవీశాఖ కలప డిపోలో జరుగుతున్న అవినీతిపై విజిలెన్స్ ద్వారా విచారణ చేపట్టాలని కోరుతూ కలప డిపో ఎదుట లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్షలు రెండో రోజు మంగళవారం కూడా కొనసాగాయి. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ కలప డిపోలో ఏజెంట్లుగా పనిచేస్తున్న అజయ్ కుమార్, రామకృష్ణ, వర్ధన్, అటవీ డిఆర్ఓ, రేంజర్, సిబ్బంది అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తమ లారీలకు పని కల్పించడం లేదన్నారు. కలప, వెదురు పంపిణీలో అవకతవకలకు పాల్పడుతున్నారని వారిపై చర్య తీసుకోవాలని కోరారు. వీరి దీక్షలకు భద్రాచలం లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పాకలపటి రామారావు, పరిటాల సత్యనారాయణ, 25 మంది లారీ ఓనర్లు, సిపిఎం నాయకులు పల్లపు వెంకట్, టిడిపి, బిజెపి, కాంగ్రెస్ నేతలు ఇల్లా చిన్నారెడ్డి, పి.రమణారెడ్డి, అహ్మద్ అలీ సంఘీభావం తెలిపారు.

వాహన యాత్ర పేరుతో వైసిపి కొత్త నాటకం

ప్రజాశక్తి -విఆర్.పురం : పోలవరం నిర్వాసితులకు, విలీన మండలాల ప్రజలకు 2019 అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను గాలికొదిలేసిన వైసిపి, ఇప్పుడు వాహన యాత్ర పేరుతో కొత్త నాటకానికి తెరతీస్తుందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణ విమర్శించారు. మండల కేంద్రంలో మంగళవారం జరిగిన సమావేశంలో సత్యనారాయణ మాట్లాడుతూ భూ నష్టపరిహారం కింద ఎకరాకు రూ.1.15లక్షలు ఇచ్చిన వారికి రూ.3.50 లక్షలు ఇస్తామన్న హామీ నెరవేర్చలేదన్నారు. ఆర్‌ఆర్ ప్యాకేజీ ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి, 41.15 కాంటూరులో 19 గ్రామాల నిర్వాసితుల్లో గిరిజనులకు రూ.6.86 లక్షలు, గిరిజనేతరులకు రూ.6.36 లక్షలు మాత్రమే ఇచ్చారని పేర్కొన్నారు. చాలా మంది నిర్వాసితులకు అసలు పరిహారమే అందలేదన్నారు. వీటిపై ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు వడ్లాది రమేష్, సొడే మల్లయ్య, గుండిపూడి లక్ష్మణ్, శీరపు తాతబాబు, నల్లారపు ప్రకాష్ పాల్గొన్నారు.

పోలవరం నిర్వాసితులకు ఇచ్చిన హామీలు నెరవేర్చారా?

ప్రజాశక్తి-విఆర్.పురం : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పోలవరం నిర్వాసితులకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటైనా నెరవేర్చారా? అని టిడిపి మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్ ప్రశ్నించారు. మండల కేంద్రంలో మంగళవారం జరిగిన టిడిపి మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా బుధవారం విఆర్.పురం మండలంలో వైసిపి ఎమ్మెల్సీ అనంత ఉదయ్ భాస్కర్, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి రోడ్ షో ఎలా నిర్వహిస్తారన్నారు. జెడ్పీటీసీ వాళ్ళ రంగారెడ్డి మాట్లాడుతూ నిర్వాసితులకు పునరావాస కాలనీలను పూర్తి చేసి ఇస్తామని చెప్పిన మాట ఏమైందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బురక కన్నారావు, ముత్యాల సిద్దు, బొర్రా నరేష్ కుమార్, బీరక సూర్య ప్రకాష్ రావు, ముత్యాల చంద్రశేఖర్, కారం శిరమయ్య, ముత్యాల పోసిబాబు, తెల్లం అప్పారావు పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-మారేడుమిల్లి : కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని రాజమహేంద్రవరం పోస్టల్ సూపరింటెండెంట్ అధికారి పి.కోమల్ కుమార్ కోరారు. మంగళవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఈ పథకరం ద్వారా లబ్ధి పొందాలనుకునే వారు తమ పేర్లను సమీప తపాలా కార్యాలయంలో నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి ఇంటికి 300 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అందిస్తుందని చెప్పారు. 150 యూనిట్లు వినియోగానికి ఒక కిలో వాట్స్ సామర్థ్యం గల సోలార్ ప్యానల్‌ను ఇన్టాల్ చేసుకోవాలని, ఇందుకు రూ.55 వేలు నుంచి 65 వేలు వరకు వ్యయం కాగా, రూ.30 వేలు వరకు రాయితీ ప్రభుత్వం కల్పిస్తుందని చెప్పారు. రిజిస్టర్ కోసం మొబైల్ నెంబర్, గత నెల విద్యుత్ బిల్లు ఉండాలని కోరారు. మొదటి విడతలో రిజిస్టర్ చేసుకున్న కోటి మందికి మాత్రమే సబ్సిడీ లబిస్తుందని తెలిపారు. వివరాలు కోసం రంపచోడవరం డివిజన్ ఏంవో ఈశ్వర్ 9000580560, 9642431898 నెంబర్లులను సంప్రదించాలని కోరారు.

సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి -సీలేరు : జీకే వీధి మండలం సీలేరు మేజర్ పంచాయతీ పరిధి మారుమూల లైకాన్ పూర్ గ్రామానికి రూ. 4 లక్షలు ఎన్‌ఆర్ఇజిఎస్ నిధులతో వంద మీటర్లు సిసి రోడ్డు నిర్మాణానికి స్థానిక సర్పంచ్ దుర్జో మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసి రోడ్డు పనులు పూర్తయితే లైకాన్‌పూర్‌కు రహదారి సౌకర్యం కలుగుతుందన్నారు. సీసీ రోడ్డు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి పిల్ల సాంబమూర్తి, ఉప సర్పంచ్ కే.వల్లి ప్రసాద్, కాంగ్రెస్ నేత కారే శ్రీనివాస్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కుసుమ పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లో కిచెన్ గార్డెన్ల ఏర్పాటు

ప్రజాశక్తి కొయ్యూరు : మండలంలోని 16 అంగన్వాడీ కేంద్రాల్లో కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేసినట్లు ఐసీడీఎస్ సీడీపీవో విజయ కుమారి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆమె మండలంలోని జీవీ.పాలెం, ధర్మవరం అంగన్వాడీ కేంద్రాల్లో స్వయంగా మొక్కలు నాటారు. గార్డెన్లకు అయ్యే ఖర్చును ఒక్కొక్క సెంటర్‌కు రూ.10000 మంజూరు చేసినట్లు చెప్పారు. ఆ సొమ్ము అంగన్వాడీ కార్యకర్త అకౌంట్లోనే జమ చేస్తామని తెలిపారు.

మెరిట్ విద్యార్థులకు పోస్టు మెట్రిక్ స్కాలర్ షిప్

ప్రజాశక్తి-కొయ్యూరు : ఏజెన్సీ 11 మండలాల్లోని 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన గిరిజన విద్యార్థులకు లోకుల గాంధీ పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ అందజేస్తున్నట్లు ట్రస్ట్ గౌరవాధ్యక్షులు లోకుల కిరణ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు విద్యార్థులు పరీక్షలకు ఎలా సిద్ధం కావాలి, అధిక మార్కులు ఎలా సాధించాలి అని అనే దానిపై ట్రస్టు ఆధ్వర్యాన మండలంలోని బాలారం, కొమ్మిక, డౌనూరు, చిట్టింపాడు పాఠశాలల్లో మంగళవారం అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి మండలంలో అధిక మార్కులు సాధించిన వారికి రూ.15వేలు చొప్పున స్కాలర్ షిప్ అందించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ లోకుల రమేష్, ప్రధాన కార్యదర్శి మురళీకృష్ణ, సభ్యులు పాల్గొన్నారు.

పింఛన్ల సొమ్ములో కోతపై విచారణ

ప్రజాశక్తి-రోలుగుంట: మండలంలోని కుసర్లపూడిలో గ్రామదేవత పెద్దింటమ్మ పండుగకు పింఛను సొమ్ము కోతపెట్టి, వాలంటీరు విరాళాలు వసూలు చేయడంపై మంగళవారం ఇఒపిఆర్‌డి నూకరాజు, గ్రామ కార్యదర్శులు డి.సుబ్బారావు, సంతోష్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ ఈశ్వరరావు విచారణ చేపట్టారు. గ్రామంలో ఇటీవల కొత్తగా మంజూరైన 13 పింఛన్లతో కలిపి 435మంది పింఛనుదారులుండగా, కొత్త పింఛనుదారుల నుంచి మొత్తం సొమ్మును, మిగిలిన వారి నుంచి రూ.1500 చొప్పున వసూలు చేశారని కొందరు పింఛనుదారులు, మాజీ సర్పంచ్ గండి తాతాజీ సోమవారం మండల తహశీల్దార్, ఎంపిడిఒకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఇఒపిఆర్‌డి నూకరాజు విచారణ చేస్తుండగా, సర్పంచ్ మడ్డు అప్పలనాయుడు వర్గీయులు మాజీ సర్పంచ్ గండి తాతాజీ వర్గీయుల మధ్య వివాదం, తోపులాట జరిగింది. పోలీసులు ఇరువర్గాలను సముదాయించారు. దీనిపై పింఛనుదారులు, ఫిర్యాదీలను విచారించిన ఇఒపిఆర్‌డి, నివేదికను ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకెళతానన్నారు.

టిడ్కో ఇళ్లలో సౌకర్యాల లేమి : సిపిఎం

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్ :సౌకర్యాలు కల్పించకుండా టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు ఎలా పంపిణీ చేస్తారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు, టి.ఈశ్వరరావు ప్రశ్నించారు. మంగళవారం బలిఘట్టం సమీపంలోని ఇళ్లను పరిశీలించారు. విద్యుత్, తాగునీరు, రహదారులు ఇతర సౌకర్యాలు లేకుండా ఇళ్ల పంపిణీకి పూనుకోవడం ఎన్నికల స్టంటేనని, దీన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు.

పలు పాఠశాలల్లో ఘనంగా ఫేర్‌వెల్

ప్రజాశక్తి - రావికమతం : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పదో తరగతి విద్యార్థులకు హెచ్‌ఎం మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు పలికారు. విందుభోజనం ఏర్పాటు చేశారు. పరీక్ష సామగ్రి అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

గొలుగొండ : చోద్యం హైస్కూల్‌లో హెచ్‌ఎం రత్నాజీ ఆధ్వర్యంలో ఫేర్‌వెల్ వేడుకల్లో వైస్ ఎంపిపి బాబ్జి, సర్పంచ్ సంతోష్, బిసి కార్పొరేషన్ డైరెక్టర్ బొండల రాజు పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించి, పలు సూచనలు చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి..

నక్కపల్లి: నక్కపల్లి బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వార్షికోత్సవ వేడుకల్లో విద్యార్థులు నృత్యాలు ,కోలాట ప్రదర్శన ఆకట్టుకున్నాయి.

రోడ్డు ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్ : బలిఘట్టం వై జంక్షన్ వద్ద కొద్దిరోజుల క్రితం రోడుప్రమాదంలో గాయపడి, చికిత్స పొందిన బాధితులు వాయిలాడ ఈశ్వరరావు, కొడమంచిలి కాసులకు పట్టణ వైసిపి నేత గుడబండి నాగేశ్వరావు (జిఎన్ఆర్) తన సొంత నిధుల నుంచి రూ. 20వేల ఆర్థిక సహాయం చేశారు.

వాలంటీర్ ఖాళీల భర్తీకి ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-గొలుగొండ : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జోగుంపేట పంచాయతీలో మూడు, కొత్త మల్లంపేట పంచాయతీలో ఒక వాలంటీరు ఖాళీల భర్తీకి ఎంపిడిఒ రత్నకుమారి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇఒపిఆర్‌డి బి.రమణి, పంచాయతీ సెక్రెటరీ రఘురాం పాల్గొన్నారు.

టెన్త్‌లో మెరుగైన ఫలితాల సాధనకు కృషి

ప్రజాశక్తి -నక్కపల్లి: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మెరుగైన ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు కృషిచేయాలని ఎంఇఒ కె.నరేష్ సూచించారు. మంగళవారం వేంపాడు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో పదోతరగతి విద్యార్థుల అదనపు తరగతులను పరిశీలించారు. విద్యార్థులను ప్రశ్నించి, సమాధానాలు రాబట్టారు. పరీక్షలయ్యేవరకు ఫోన్, టీవీలకు దూరంగా ఉండాలని సూచించారు.

విద్యార్థులకు యోగా శిక్షణ

ప్రజాశక్తి -నక్కపల్లి : వేంపాడు హైస్కూల్లో మంగళవారం యోగా శిక్షణను ప్రారంభించారు. హెచ్‌ఎం నర్సింగరావు, పిఇటి రాంకుమార్, వేంపాడు ఆయుర్వేద ఆస్పత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అభినయ కుమార్ ఆధ్వర్యంలో యోగా శిక్షకులు దవరసింగి రాంబాబు ఆసనాలు, ప్రాణాయామంపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు.

గీతంలో జాతీయ భద్రతా దినోత్సవం

ప్రజాశక్తి- మధురవాడ : పనిచేసే ప్రదేశంలో భద్రతను పెంపొందించడానికి, ఉద్యోగస్తులు తమ జీవన విధానంలో భద్రతపై అవగాహన కలిగించడానికి జాతీయ భద్రత వారోత్సవాలలో భాగంగా భారత నౌకాదళం, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సంయుక్తంగా మంగళవారం భద్రతా దినోత్సవాన్ని నిర్వహించారు.

గీతం వర్సిటీని 'పెన్ స్టేట్' బృందం సందర్శన

ప్రజాశక్తి -మధురవాడ : అమెరికాలోని ప్రభుత్వరంగ విశ్వవిద్యాలయాలలో ఒకటైన పెన్సిల్వేనియాలోని పెన్ స్టేట్ విశ్వ విద్యాలయం బృందం మంగళవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించింది. పెన్ స్టేట్ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ వ్యవహారాల ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ డాక్టర్ ఒమిక్‌అన్సారీ, మేనేజ్‌మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రే వెంకటరామణ్, జీవశాస్త్రాల ప్రొఫెసర్ డాక్టర్ సాయిరామ్ రుద్రభట్ల, విద్యార్థి వ్యవహారాల విభాగం సీనియర్ డైరక్టర్ డాక్టర్ టోడ్ క్లార్క్ గీతంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధపట్టం, గీతం ప్రొవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం మాట్లాడుతూ, భారత ప్రభుత్వ నూతన విద్యా విధానానికి అనుగుణంగా కోర్సుల రూపకల్పనతో పాటు పరిశోధనలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ రూ.100 కోట్లతో పరిశోధన కేంద్రాలను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. గీతం విశాఖ, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాల ద్వారా 53 అండర్ గ్రాడ్యుయేట్, 59 పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు నిర్వహిస్తున్నామని, స్థానిక పరిశ్రమలతో మెరుగైన సంబంధాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. గీతంలో ఏటా 417 కంపెనీలు ప్రాంగణ నియామకాలు చేపడుతున్నాయని తెలిపారు. పెన్ స్టేట్ విశ్వ విద్యాలయంతో బోధన, పరిశోధన సహకారానికి ఆసక్తితో ఉన్నామని పేర్కొన్నారు.

పెన్ స్టేట్ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ వ్యవహారాల ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ డాక్టర్ ఒమిక్‌అన్సారీ మాట్లాడుతూ, తమ విశ్వవిద్యాలయం 140కి పైగా కోర్సులు నిర్వహిస్తోందని వీటిలో 50 దేశాలకు చెందిన 10 వేల మంది విద్యార్థులు అభ్యసిస్తున్నారని తెలిపారు. సంయుక్త పరిశోధన ప్రాజెక్టులను నిర్వహించడం, విశ్వవిద్యాలయంలో పరిశోధకులకు మార్గదర్శకం వహించడం, గీతం అధ్యాపకులకు వర్క్ షాప్, సదస్సుల నిర్వహణలో సహకరించడం, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలకు సంబంధించిన అంశాలపై చర్చించారు. పరస్పర అవగాహన ఒప్పందం కుదుర్చుకోవాలని నిర్ణయించారు. గీతం విశ్వవిద్యాలయం కోర్సుల నిర్వహణ, పరిశోధన ప్రగతిని పెన్‌స్టేట్ విశ్వవిద్యాలయం బృందం ప్రశంసించింది. కార్యక్రమంలో వివిధ కళాశాలల డీన్లు, డైరక్టర్లు పాల్గొన్నారు.

'సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి'



గాయత్రీనగర్‌లో సూపర్ సిక్స్ కరపత్రాలను పంపిణీచేస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి -మధురవాడ, పిఎం.పాలెం : టిడిపి సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని టిడిపి బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు కోరారు. జివిఎంసి 5వ వార్డు పార్టీ కార్యాలయంలో వార్డు టిడిపి అధ్యక్షులు నాగోతి వెంకట సత్యనారాయణ ఆధ్వర్యాన పోలింగ్ బూత్ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మొల్లి లక్ష్మణరావు మాట్లాడుతూ, పోలింగ్ బూత్ ఇన్‌చార్జిలందరూ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన శంఖారావం సూపర్ సిక్స్ పథకాలతో పార్టీ ముద్రించిన కరపత్రాలను, కేలండర్లు ప్రజలకు అందించి వివరించాలని సూచించారు. అనంతరం శంఖారావం సూపర్ సిక్స్ పథకాల మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి 5వ వార్డు ప్రధాన కార్యదర్శి ఈగల రవికుమార్, ఉపాధ్యక్షులు వియ్యపు నాయుడు, పోలింగ్ బూత్ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పిఎం.పాలెం : జివిఎంసి ఆరో వార్డు పరిధి పిఎం పాలెం గాయత్రీనగర్ సమీపంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలపై ప్రచారం నిర్వహించారు. విశాఖ పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు గరే గురునాథ్ ఆధ్వర్యాన నిర్వహించిన కార్యక్రమంలో రెడ్డి సత్యనారాయణ, పెంటకోట బబ్బెలు, కొప్పాక రామకృష్ణ, తాడేల లక్ష్మి, కసిరెడ్డి లక్ష్మి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి- మాడుగుల: మండలంలోని కస్పా జగన్నాధపురం, ముకుందాపురం గ్రామాలలో నూతనంగా నిర్మించిన భవనాలను ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు మంగళవారం ప్రారంభించారు. కజె.పురంలో 40 లక్షల ఉపాధి నిధులతో నిర్మించిన సచివాలయ రూ.21.80 లక్షలతో రైతు భరోసా కేంద్రం, ,రూ.3.5 కోట్లతో జలజీవన్ మిషన్ పనులు, రూ 40 లక్షలతో సిసి రోడ్లు, డ్రైనేజీ,రూ.14 లక్షలతో పాలగడ్డ నుండి కేఎల్‌బి పట్నం రహదారి పనులు, రూ.,3 లక్షల తో ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ హాల్, రూ.55.30 లక్షలతో కె.జే.పురం నుండి అప్పలరాజుపురం బిటిరోడ్డు పనులను ప్రారంభించారు. ముకుందాపురంలో రూ.40 లక్షలతో గ్రామ సచివాలయం, రూ.23 లక్షలతో రైతు భరోసా భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఎస్సీ కాలనీలో రూ.20 లక్షలతో మినీ కల్యాణ మండప నిర్మాణానికి, కె.జె.పురం కరణం మదుం నుంచి వంటర్ల పాలెం పోవు సీసి రోడ్డుకు మంత్రి శంకుస్థాపన చేశారు ఎమ్.కోటపాడులో వీరాంజనేయ స్వామి తీర్థంలో పాల్గొన్నారు. ఎంపిపి రాజారామ్ పాల్గొన్నారు .

విజ్ఞాన కేంద్రంగా అభివృద్ధి చేయాలి

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్ : స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి చరిత్రలో సాక్ష్యంగా నిలిచిన నర్సీపట్నం కవర్టు, హైటర్ల సమాధులున్న అర ఎకరం స్థలాన్ని అల్లూరి, గంటం, మల్లు దొరల విజ్ఞాన కేంద్రంగా అభివృద్ధి పరచాలని జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు డిమాండ్ చేశారు. మంగళవారం సంఘం అనుబంధ సంస్థ కోటనందూరు అల్లూరి సేవా కమిటీ అధ్యక్షులు లక్కాకుల బాబ్జి ఆధ్వర్యంలో 20 మంది కమిటీ సభ్యులు కవర్డ్, హైటర్ల సమాధులు ఉన్న ప్రాంతాన్ని పరిశుభ్రం చేశారు. జెసిబితో చెత్తంతా తొలగించి ట్రాక్టర్‌పై తరలించారు. అల్లూరి పార్కు, సమాధుల అభివృద్ధికి నిధులు కేటాయించామన్న ప్రభుత్వ ప్రకటనలే తప్ప ఆచరణలో అమలు జరగలేదన్నారు. కెడిపేట ఆర్‌టిసి బస్ కాంప్లెక్స్‌లో అల్లూరి విగ్రహం ఏర్పాటుకు అనుమతులివ్వాలని కోరారు. కార్యక్రమంలో వాడపల్లి వెంకటరమణమ్మ, శ్యామల వరలక్ష్మి, శివంగి నాగేశ్వరరావు, లక్కాకుల బాబ్జి పాల్గొన్నారు.

62 మందికి నేత్ర వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -తగరపువలస : భీమిలి మండలం అన్నవరంలో మంగళవారం చిప్పాడ దివీస్ సంస్థ ఆధ్వర్యాన ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. 62 మందికి నేత్ర వైద్య పరీక్షలు చేశారు. 36 మందికి కళ్లజోళ్లు అవసరమని నిర్ధారించారు. 15 రోజుల్లోగా ఉచితంగా కళ్ల జోళ్లు అందజేయనున్నట్లు దివీస్ సంస్థ సిఎస్‌ఆర్ మేనేజర్ డి.సురేష్‌కుమార్ తెలిపారు. అవసరమనుకుంటే ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మేరుగు ఎల్లాజీ, ఎల్‌వి.ప్రసాద్ ఆసుపత్రి సభ్యులు సాయికృష్ణ, సాయి, సంతోషి, దుర్గారావు, భూపతి, దివీస్ ప్రతినిధులు శ్రీనివాస్, నరసింహ, పైడినాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

గంజాయితో వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి-పెందుర్తి: గంజాయి తరలిస్తున్న వ్యక్తిని పెందుర్తి సెబ్ పోలీసులు మంగళవారం తెల్లవారుజామున పట్టుకున్నారు. దీనికి సంబంధించి పోలీసుల కథనం ప్రకారం... పెందుర్తి జంక్షన్ సమీపంలో అనుమానస్పదంగా సంచరిస్తున్న కేరళకు చెందిన అనిల్‌ను పోలీసులు అదుపులోనికి తీసుకొని విచారించగా అతని వద్ద 18 కిలోల గంజాయి లభ్యమైంది. కేరళ రాష్ట్రం కొల్లం ప్రాంతానికి చెందిన అనిల్ ఒడిశా సరిహద్దులోని విక్రమ్‌సింగ్ నుంచి గంజాయిని కొనుగోలు చేసి విశాఖపట్నం మీదుగా కేరళ తీసుకెళ్తున్నాడు. గత మూడు నెలలుగా ఈ వ్యాపారం సాగిస్తున్నాడు. కిలో రూ.3000కు కొనుగోలు చేసిన నిందితుడు బెంగళూరులో రెట్టింపు ధరకు విక్రయిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడుల్లో సెబ్ సిఐ సరోజదేవి, ఎస్‌ఐ మహేష్, వేణు, ముసలనాయుడు, సిబ్బంది అప్పారావు, శివ, మధు నాయుడు, అశోక్, రామలక్ష్మి పాల్గొన్నారు.

కత్తితో దాడి కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి -నక్కపల్లి : మండలంలోని జానకయ్యపేట గ్రామానికి చెందిన ఈగల నాగేశ్వరరావుపై కత్తితో దాడి చేసి గాయపరిచిన గుత్తుర్తి పైడిరాజును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ విజయ్‌కుమార్ మంగళవారం తెలిపారు. పెదతీనార్ల గ్రామానికి చెందిన నిందితుడు గుత్తుర్తి పైడిరాజు, బాధితుడు ఈగల నాగేశ్వరరావు వద్ద రూ.10 వేలు అప్పు తీసుకున్నాడు .తీసుకున్న డబ్బులు తిరిగి ఇమ్మని అడిగిన సందర్భంలో ఇద్దరి మధ్య ఘర్షణ జరగ్గా పైడిరాజు కల్లు గీత కత్తితో నాగేశ్వరరావుపై దాడి చేశాడు. తల, చేతికి తీవ్ర గాయాలైన నాగేశ్వరరావును స్థానిక సిహెచ్‌సికి తరలించగా, ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం తుని ఆసుపత్రికి తరలించారు. నాగేశ్వరరావు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పైడిరాజుపై హత్యాయత్నం కేసు నమోదు చేసిన పోలీసులు, నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ విజయ్‌కుమార్ వెల్లడించారు.



డయాలసిస్ రోగికి పింఛన్ అందజేస్తున్న కార్పొరేటర్ కెల్ల సునీత

డయాలసిస్ రోగికి కొత్త పెన్షన్ అందజేత

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి 13వ వార్డు లక్ష్మీనగర్, సచివాలయం నెంబరు 5 పరిధిలో కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న కూర్మదాస్ తాండవకృష్ణకు కొత్తగా మంజూరైన రూ.10 వేల పెన్షన్‌ను వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత, వైసిపి నాయకులు కెల్ల సత్యనారాయణ మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైసిపి కన్వీనర్ బేత దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

కుట్టు శిక్షణా కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి మూడో వార్డు పరిధి బోయివీధి సామాజిక భవనంలో సకల్య స్వచ్ఛంద సంస్థ ఏర్పాటుచేసిన కుట్టు శిక్షణా కేంద్రాన్ని గ్రామ పెద్దలు కాసరపు దుర్గారావు, కొక్కిరి కాశీడు, అరసవిల్లి పోలిరాజు, చింతల ఎల్లయ్య మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మూడు నెలల పాటు ఇక్కడ ఉచితంగా శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ అందజేస్తామని తెలిపారు. ఆసక్తి గల మహిళలు ఈ శిక్షణా కేంద్రాన్ని వినియోగించుకోవాలని కోరారు. మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేందుకు కుట్టు శిక్షణ ఉపయోగ పడుతుందన్నారు. శిక్షణా కేంద్రం ఏర్పాటుచేసిన సకల్య స్వచ్ఛంద సంస్థను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు మాటిల్డ, షకీల, జ్యోతి, జాలరుల సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



లైబ్రరీలో పుస్తకాలతో చిన్నారులు

ఐఎహెచ్‌వి లైబ్రరీ ప్రారంభం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : నగరంలోని ఆర్‌పి.పేట రైల్వే కాలనీలో ఉన్న మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ హ్యూమన్ వాల్యూస్ (ఐఎహెవి) ఆధ్వర్యంలో లైబ్రరీని మంగళవారం పాఠశాల హెడ్‌మాస్టారు శ్రీనివాస్, సీనియర్ టీచర్ అరుణ కుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి నుండి పుస్తకాల చదవడం ఎంతో అవసరం అన్నారు. పిల్లలు వినోదంతో పాటు విజ్ఞానాన్ని కథల పుస్తకాలను చదవటం ద్వారా పొందవచ్చునన్నారు.

'మాకూ అసెంబ్లీ సీట్లు కేటాయించాలి'

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : రానున్న ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీలు ఉత్తరాంధ్రలో తూర్పు కాపులకు అసెంబ్లీ సీట్లు కేటాయించాలని ఎపి తూర్పు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మజ్జి అప్పారావు కోరారు. మంగళవారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో తూర్పు కాపులకు సీట్లు పంపకంలో అన్యాయం జరుగుతోందన్నారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోగిశ గణేష్ పాల్గొన్నారు.

దక్షిణ కాంగ్రెస్ టిక్కెట్టుకు జగన్నాధరావు దరఖాస్తు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : కాంగ్రెస్ సీనియర్ నాయకులు వైఎస్.జగన్నాధరావు ఆ పార్టీ తరపున దక్షిణ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు విజయవాడలోని ఆంధ్రరత్న భవనంలో మంగళవారం పార్టీ అధిష్టానానికి దరఖాస్తు చేశారు. ఆయన స్థానిక మీడియాకు ఆ సమాచారం అందించారు. దక్షిణ నియోజకవర్గం సమన్వయకర్తగా, పిసిసి సభ్యునిగా, బిసి సెల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్‌గా జగన్నాధరావు పనిచేశారు.

ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్‌లో ఎంఐఎఫ్ ప్రగతి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్‌లో ఎంఐఎఫ్ నూతన ఆవిష్కరణలు ఎంతగానో దోహదపడుతున్నాయని మారికో ఇన్నోవేషన్ ఫౌండేషన్ (ఎంఐఎఫ్) వ్యవస్థాపకుడు హర్ష్ మారివాల తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో మీడియాతో మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్ ద్వారా సహజ వనరులను, ముఖ్యంగా చెట్లను సంరక్షించుకోవడానికి ఐఎంఎఫ్ దోహదపడుతుందన్నారు. అందుకోసం తమ కంపెనీ రూపొందించిన 12 స్టార్టప్‌లు కలిసి వినూత్నమైన ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాల నిర్వహణకు ఉపయోగపడతాయన్నారు. వీటి ద్వారా 1338 టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు రీసైకిల్ చేయబడి 124, 360 టన్నుల సిఒ-2 ఉద్గారాల ఆదా జరిగి, 8300 చెట్లు రక్షించబడ్డాయన్నారు. ఏటా 3.4 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు ఉత్పత్తి కాగా భారతదేశంలో కేవలం 30 శాతం మాత్రమే రీసైకిల్ జరుగుతోందన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల సరఫరా సమస్యను పరిష్కరించడానికి వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయటంలో ఎంఐఎఫ్ మద్దతు ఉన్న స్టార్టప్‌లు గణనీయమైన పురోగతిని సాధించాయన్నారు.

ఎడెక్స్‌తో ఒప్పందాన్ని రద్దు చేయాలి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఎడెక్స్ కంపెనీతో ఒప్పందాన్ని రద్దు చేయాలని పిడిఎస్‌ఒ ఆధ్వర్యంలో మంగళవారం విఎస్.కృష్ణా కళాశాల వద్ద ఆందోళన చేపట్టారు. సంఘం విశాఖపట్నం జిల్లా కార్యదర్శి వి.లక్ష్మి మాట్లాడుతూ ఒకవైపు రాష్ట్రంలో ఉన్న అనేక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, యూనివర్సిటీలలో కనీస మౌలిక వసతులు, లెక్చరర్లు, ప్రొఫెసర్లు లేక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతూ ఉంటే మరోవైపు ఆన్‌లైన్ కోర్సుల పేరుతో ఎడెక్స్ అనే కంపెనీతో టెండర్లు కూడా లేకుండా 50 కోట్లు చెల్లించేలా ఒప్పందాన్ని కుదుర్చుకోవడం దారుణమన్నారు. ఈ రూ.50 కోట్లతో డిగ్రీ, పీజీ కాలేజీల్లో ఉన్న అనేక సమస్యలను పరిష్కరించవచ్చునన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి



సబ్బవరంలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి-సబ్బవరం : రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని వర్గాలువారు సహకరించాలని పరవాడ డిఎస్‌పి కెవి.సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలో నాలుగు కిలోమీటర్లు మేరకు పోలీస్‌లు మంగళవారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో శాంతి భద్రతలను నెలకొల్పి ప్రజలలో నమ్మకం కలిగించడానికి ఈ కవాత్ నిర్వహించినట్లు చెప్పారు. ప్రజలు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక సీఐ పిన్నింటి రమణ, ఎస్‌ఐ ధనుంజయ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అచ్యుతాపురం : రానున్న ఎన్నికల్లో ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా ప్రజలందరూ సహకరించాలని అచ్యుతాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.బుచ్చిరాజు కోరారు. తిమ్మరాజుపేట గ్రామంలో సోమవారం రాత్రి గ్రామస్తులతో ఆయన సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎస్ శివ బాబునాయుడు, ఆడారి అనంత, ఎస్ మహాలక్ష్మి నాయుడు పాల్గొన్నారు.

కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ప్రియాంక

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : నగరానికి చెందిన ప్రియాంక దండి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు. ఈ మేరకు ఆమె మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో, ముఖ్యంగా విశాఖ నగరంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే దేశం అభివృద్ధి బాటలో నడుస్తుందని చెప్పారు. తనను పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించినందుకు జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర ఇంచార్జ్ మాణికం ఠాగూర్, వైఎస్.షర్మిలకు కృతజ్ఞతలు తెలిపారు.

దిబ్బిడి జెడ్‌పి హైస్కూల్ వార్షికోత్సవం



వార్షికోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, పాఠశాల సిబ్బంది

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట : మండలంలో గల దిబ్బిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 60వ వార్షికోత్సవం, పదవ తరగతి విద్యార్థుల ఫేర్వెల్ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పలు రకాల నృత్యాలు ప్రదర్శించారు.

పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఉపాధ్యాయులు తెలియజేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు దొండ రాంబాబు, హెచ్‌ఎం సత్యారావు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

8న జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్

ప్రజాశక్తి- అచ్యుతాపురం : మండలంలోని మార్టూరు గ్రామంలో నూకాంబిక అమ్మవారి పండగ సందర్భంగా ఈ నెల 8 శుక్రవారం నుంచి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కెవి.రమణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఘట్ట నారాయణరావు, గుర్రం నాగేశ్వరరావు,. కాకి సన్యాసి పైడిరాజు తదితరుల జ్ఞాపకార్థం కెవిఆర్ బృందం ఆర్థిక సహాయంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో రాణించిన వారికి రూ.2008 చొప్పున నగదు బహుమతి అందించనున్నట్లు తెలిపారు.

టోర్నమెంట్లో పాల్గొనదలచిన వారు 9492813358, 7995623359, 8374428385 నెంబర్లలో సంప్రదించి పేర్లు నమోదు చేయించుకోవాలని కోరారు.



సదస్సులో మాట్లాడుతున్న అంగముత్తు

విపిఎ ఆధ్వర్యాన సదస్సు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖపట్నం పోర్టు అథారిటీ భాగస్వాముల సదస్సును సోమవారం హోటల్ నోవాటెల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా పోర్టు ఛైర్మన్ అంగముత్తు మాట్లాడారు. పోర్టు భవిష్యత్తు ప్రణాళికలను తెలియజేశారు. అనంతరం పోర్టు సామాజిక బాధ్యతలో భాగంగా లబ్ధిదారులకు 3.63 కోట్ల రూపాయల విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిఒఎపి సెక్రటరీ డాక్టర్ ఎస్.యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బిసిలను మోసం చేసిన వైసిపి

ప్రజాశక్తి -అనకాపల్లి : గత ఎన్నికలకు ముందు వైసిపి రాష్ట్రంలోని బీసీలను ఉపయోగించుకొని అధికారం వచ్చాక వారిని మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, టిడిపి బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మళ్ళ సురేంద్ర ఆరోపించారు. మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం జరిగిన జయహో బీసీ బహిరంగ కార్యక్రమం విజయవంతమైన వారు మాట్లాడుతూ జయహో బీసీ సభను చూసి వైసిపి పార్టీకి చెమటలు ఎక్కుతున్నాయని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో బీసీ నాయకులు పోలరపు త్రినాథ్, పిట్ల రాజు, కాండ్రేకుల వెంకటేశ్వర, బత్తుల లక్ష్మి, వెంకటలక్ష్మి, పెంటకోట శ్రీనివాసరావు, దొడ్డి రాము, జొన్నాడ సురేష్, పాల్గొన్నారు.

ఎస్‌పిని కలిసిన డిఎస్‌పి

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి సబ్ డివిజన్ డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.అప్పలరాజు మంగళవారం ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కెవి.మురళీకృష్ణని మర్యాదపూర్వకంగా కలిశారు. సాధారణ బదిలీలలో భాగంగా విశాఖపట్నం ఇంటెలిజెన్స్ డిఎస్పీగా విధులు నిర్వహిస్తూ, బదిలీపై అనకాపల్లి సబ్ డివిజన్ డిఎస్పీగా వచ్చారు.

పల్స్ పోలియో కార్యక్రమం పరిశీలన

ప్రజాశక్తి-అనకాపల్లి : మండలంలోని తుమ్మపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని డబ్ల్యూహెచ్‌ఒ ప్రతినిధి డాక్టర్ కెవి శాంతి మంగళవారం పరిశీలించారు. ఇంటింటికి వెళ్లి వివరాల అడిగి తెలుసుకున్నారు. బొజ్జన్న కొండ పరిసర ప్రాంతాల్లో ఉన్న ఇటుక బట్టీల్లో ఉన్న సున్నా నుంచి ఐదు సంవత్సరాలు పిల్లలకు పోలియో డ్రాప్స్ వేశారా లేదా అని ఆరా తీసి వేసుకొని వారికి డ్రాప్స్ వేసారు. కార్యక్రమంలో ఏఎన్ఎం మరియమ్మ, ఈశ్వరరావు, ఆశ వర్కర్లు వాలంటీర్లు, అంగన్వాడీ టీచర్లు పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

వికలాంగుల మహాగర్జనను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-చోడవరం రూరల్ : ఈ నెల 9న అమరావతిలో జరుగు వికలాంగుల మహాగర్జనను విజయవంతం చేయాలని వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్గిరాల రవికుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మాదిగ ఉద్యోగులు, రెల్లి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కరపత్రాన్ని మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సింగంపల్లి అనంతరావు, జరగడం నాగభూషణం పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను తిప్పికొట్టాలి

అచ్యుతాపురం : ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి శివశంకర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అచ్యుతాపురం ఎస్‌కెఆర్ రెసిడెన్సీలో మంగళవారం జనసేన పార్టీ ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ సుందరపు విజయ్ కుమార్ అధ్యక్షతన నియోజకవర్గస్థాయి కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి జనపరెడ్డ శ్రీనివాసరావు, టెక్కలి పరశురామ్, బి రామదాసు, కార్యకర్తలు పాల్గొన్నారు